ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Offices Three Lines—72126

Regd. No. H/SD-6.

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

సంపుటి : 14 సంచిక 211 • సికిందరాబాద్ 9—5—1974 గురువారం • 4 పేజీలు : 14 పైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్	249 సెం. మీ. వరకు సెం. మీ. కి	4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3.80
కంపెనీ డెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అర్థశాసనాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాజువల్		33.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 13 నెలలకు		27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

అద్భుత కాంతితో ప్రకాశించు
1. అమెరికన్ ఆర్టు డైమండ్స్
2. స్విస్ కల్చర్ వజ్రములు
ఫోను: 77487.
సికింద్రాబాద్ బజార్

బొంబాయిమరికొన్ని కేంద్రాలలో పూర్తిగా, ఇతరత్రా పాక్షికంగా రైల్వేసమ్మె

సమ్మె నామమాత్రమని ప్రభుత్వం. సంపూర్ణమని పనివారి నాయకుల విరుద్ధ ప్రకటన

పలువురు కార్మికులబర్తరఫ్: తలపెట్టినట్రైయిన్లు నడుపుతున్నట్టు అధికారుల వివరణ

దేశవ్యాప్తంగా రైల్వే సిబ్బంది సమ్మె తొలిరోజైన బుధవారంనాడు బొంబాయి, ఢిల్లీ, మధురై, కేరళ, అస్సాం ప్రాంతాలలో ట్రెయిన్ సర్వీసులు పూర్తిగా స్తంభించగా మిగిలిన చోట్ల సమ్మె పాక్షికంగా జరిగినట్టు వార్తలందినవి.

దేశ ప్రజాజీవనంపై సమ్మె ప్రభావం "నామ మాత్రమేననీ" దేశం మొత్తం మీద రైల్వే స్టేషన్లు వర్క్‌షాపులలో సమ్మె పిలుపును పాటించిన వారు బహుకొద్ది మందేనని అధికార వర్గాలవారు, సమ్మె "సంపూర్ణంగా" జరిగినట్టు రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ కమిటీ వర్గాల వారు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేశారు.

తాము అనుకొన్నదానికన్నా సమ్మె పరిస్థితి "బాలామేరుగా" ఉన్నదని రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎమ్ ఎన్ బెరి నేటి సాయంత్రం విలేకరులకుచెప్పారు. సిబ్బందిలో 8 శాతం మాత్రమే ఉద్యోగానికి రానట్లు అయన పేర్కొన్నారు.

సాయం త్రమయ్యేసరికి మరి పలువురు పనివారు డ్యూటీకి హాజరైనారని కూడా అయన పేర్కొన్నారు.

పరిస్థితి సంతృప్తికరమని అధికారవర్గాల ప్రకటన

జమ్మూ, చండీగఢ్, లక్నో, తిరువనంతపురం, భోపాల్, జబల్పూర్, హైదరాబాద్, విజయవాడ, మరి పెక్కు ప్రాంతాలనుండి అందిన సమాచారం శ్రీ బెరి ప్రకటనకే దృఢపరచుతున్నాయనీ, ఈ కేంద్రాలన్నిటి పరిస్థితి "హర్షదాయకంగా" "సంతృప్తికరంగా, "అత్యంత సంతృప్తికరంగా" ఉన్నదని ఆయా కేంద్రాలనుండి అధికారులు జారీచేసిన ప్రకటనలు పేర్కొంటున్నవి.

వర్తమాన సంవత్సరమంతటికీ రిజార్వు చెప్పుకోతగిన 80 వేల టన్నుల బొగ్గును ఉక్కు కర్మాగారాలకు బుధవారం నాడు రైల్వేలు తరలించినవని రైల్వేబోర్డు చెబుతున్నది.

బొంబాయి-ఢిల్లీ మార్గంలో 8 గుడ్స్ ట్రెయిన్లు, బొంబాయినుండి ఆహార ధాన్యాలు, పెట్రోలియం పదార్థాలతో 7 గుడ్స్ ట్రెయిను బయలుదేరాయట

రైల్వేలకు పతిష్ఠాకరమైనదిగా భావించే 15 మెయిల్ ఎక్స్‌ప్రెస్ ట్రెయిను సమ్మె మొదటిరోజైన బుధవారంనాడు నడిచాయి అందులో హౌరాఢిల్లీ మెయిల్, పంజాబ్ మెయిల్, కొచ్చిన్ మెయిల్, జమ్ అక్స్‌ప్రెస్, శ్రీ నగర్ ఎక్స్‌ప్రెస్, ఢిల్లీకు దాన్ జనత, గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌వంటివి ఉన్నాయి.

మంత్రిమిశ్రా ప్రకటనలు

గురువారంనాడు డ్యూటీకి హాజరయిన పోతే సస్పెన్షన్, ఆ పిమ్మట "తీవ్రచర్యలు" లకు గురికావలసి రాగలదని రైల్వే పనివారికి అల్టిమేటమ్ (తుది హెచ్చరిక) ఇచ్చారు రైల్వేమంత్రి శ్రీ మిశ్రా ఒక ప్రకటన చేశారు.

ఆ పనితంగాఉండవలసిందనీ, విద్వంసక చర్యలు, ట్రెయిన్ సర్వీసుల విచ్ఛిత్తి యత్నాలను పమ్ము చేయవలసిందనీ రైల్వే శాఖ దక్షాలాన్ని ఆదేశిస్తూ శ్రీ మిశ్రా మరో ప్రకటన చేశారు.

బెంగాల్ సిబ్బందిపైఒత్తిడి, విధ్వంస చర్యలు

కలకత్తాలో డ్యూటీకి విశ్వదులచిన సహచారిపై ఒత్తిడి తెచ్చిరిపుల పిష్ ప్లేట్ తాగించిపు వంటి విధ్వంసక చర్యలు జరిగినట్లు సమాచారం అందినదని అధికార ప్రతినిధి

(మిగతా 2వ పేజీలో)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకునిగా వి. బి. రాజు ఎన్నిక

న్యూఢిల్లీ మే 8 (పి.టి.ఐ)

రాజ్యసభకుండి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకునిగా శ్రీ వి. బి. రాజు కార్యదర్శిగా శ్రీ ఎన్. కె. భట్ పోటీలేకుండా ఎన్నికైనారు.

లోక్‌సభనుండి ఉపనాయకుని పదవికి శ్రీ ఎ. పి. శర్మ, శ్రీ బాలేశాయ్ అబ్దుల్ కాదర్ మధ్య ముఖాముఖి పోటీ జరుగుతున్నది మరి మగురు అభ్యర్థులు పోటీ నుండి విరమించుకున్నారు.

లోక్‌సభనుండి రెండు కార్యదర్శి పదవులకు ఐదుగురు అభ్యర్థులు శ్రీమతి శీలా కౌల్, శ్రీ బి. కె. దాస్‌బొదరి, శ్రీ రామ్ ధన్, శ్రీ పి. ఎం. సయీద్, శ్రీ పార్థసారథి పోటీపడుతున్నారు కోశాధికారి పదవికి శ్రీ సుహృదర్‌సింగ్‌గిల్ శ్రీ నంద్ బక్షి సింగ్ పోటీ చేస్తున్నారు

నేటి మధ్యాహ్నం లోగ డ్యూటీకి చేరకపోతే సస్పెన్షన్, తీవ్ర చర్యలు

రైల్వే పనివారికి మంత్రి మిశ్రా అల్టిమేటమ్ "జైల్లోనే చర్చలకైనా సిద్ధమేనని" సిబ్బందినాయకుడు జార్జి ఫెర్నాండెజ్ ప్రతిపాదన

న్యూఢిల్లీ మే 8 (పి టి ఐ)

సమ్మెచేసిన రైల్వే పనివారు రేపు మధ్యాహ్నం లోగా తిరిగి డ్యూటీలో చేరకపోతే వారిని సస్పెండ్‌చేసి ఆ పిమ్మట తీవ్ర చర్యలు గైకొనగలమని రైల్వేల శాఖ మంత్రి శ్రీ మిశ్రా పనివారికి నేడు అల్టిమేటమ్ ఇచ్చారు.

ఈవిధం తొలగించిన పనివారి స్థానాలను ప్రభుత్వ విధేయులకు ప్రమోషను ఇవ్వడం ద్వారా కొత్తవారిని నేరుగా నియమించడం ద్వారా భర్తీ జేయగలమనికూడా ఆయన స్పష్టం చేశారు.

నిర్భయంగా తమవిధులు నిర్వహిస్తున్న రైల్వే పనివారి అత్యున్నత కర్తవ్య పరాయణత్వాన్ని ఆయన పశంసించారు.

దాదాపు నిర్వహణా దీక్షవల్లనే, ఏవో కొన్ని బోట మినహా దేశమంతటా ట్రెయినను నడపడం సాధ్యపడినదని ఆయన అన్నారు.

సమ్మె ప్రజలకు వ్యతిరేకం, కార్మిక వర్గానికి వ్యతిరేకం అని వర్ణిస్తూ దేశ ప్రజలకు అపకారం కలిగినందుకు ఆయన తన విచారాన్ని వ్యక్తపరిచారు.

జైల్లోనే చర్చలకైనా ఫెర్నాండెజ్ సంసిద్ధత

"నమ్మలను విడుదల చేయడానికి మీకు అభ్యంతరంఉంటే" జైల్లోనే చర్చలు ప్రారంభించవలసిందని రైల్వే మంత్రి శ్రీ మిశ్రాకు రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ కమిటి కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ప్రతిపాదించారు

శ్రీ మిశ్రాకు నిన్న ఫెర్నాండెజ్ వ్రాసిన రెండు లేఖల ప్రతులను ఇతర భారత రైల్వే సిబ్బందిసమాఖ్య నేడు పత్రికలకు జారీచేసింది.

చర్చలు తిరిగి ప్రారంభించి, పరిష్కారాన్ని కుదుర్చుకోవాలని నిజంగానే మీరు భావిస్తుంటే, అరెస్టు చేసినవారిని విడుదల చేసి చర్చలు జరపడమే సవ్యమైన మార్గం అని ఆయన ఆ లేఖల్లో తెలిపారు.

సమ్మె నిర్వహణ విషయంలో అన్ని నిర్ణయాలను గైకొన్న కార్యాచరణ సమితి సభ్యులు 18 మందిలో 10 మంది జైలు వెలుపలనే ఉండగా, తనను విడ్డయిగైకొనవలసిందని అడిగడంలో అర్థంలేదని శ్రీ ఫెర్నాండెజ్ వివరించారు.

వేతనాల వివయంలో పనివారి కోర్కెను ముందు సూత్ర పాయంగా అంగీకరిస్తే వివరాలు ఆపిమ్మట దర్శించుకోవచ్చునని మొదటిలేఖలో ఆయన వివరించారు.

పంజాబ్ విద్యుచ్ఛక్తి సిబ్బంది సమ్మె విరమణ

చండీగఢ్ మే 8 (పి టి ఐ)

పంజాబ్ విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది గత 22 రోజులుగా జరుగుతున్న సమ్మెను పి. సి. సి అధ్యక్షుని విజ్ఞప్తిపై విరమించారు.

భోపాల్ బస్సుడిపోలో అగ్నిప్రమాదం

భోపాల్ మే 8 (పి.టి.ఐ)

నగర పొలిమేరలలోని బస్సుడిపో, డివిజన్ వర్క్‌షాపు భవనాలకు నేడుసిమ్సు అంటుకోగా ఆ భవనాలలో కొంతభాగం దగ్ధమైనది. పన్నెండు, ట్యూబులు పెట్రోలు కూడాదగ్ధమైనాయి.

మధ్య పదేశ్ రోడు రవాణాసంస్థ కార్మికులు ప్రస్తుతం సమ్మెలో ఉన్నారు

ఐదుగంటలసేపు తీవ్రంగా యత్నించిన అనంతరం అగ్నిమాపకదళంవారు ఆ మంటలను ఆర్పగలిగారు.

డిపోలోఉన్న 90 బస్సులను బయటకు తీసుకురావడంలో విధేయులైన కార్మికులతోపాటు, స్థానిక ప్రజలు కూడా తోడ్పడ్డారు.

దక్షిణ మధ్య రైల్వే:

సమ్మె లేనేలేదని అధికారులు, అద్భుతమని నాయకుల ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 8

నేడు ఉదయం దక్షిణమధ్యరైల్వే నాలుగు డివిజన్లలోను పనివారు సమ్మెలో పాల్గొంటున్నప్పటికీ అధికారులు ట్రెయిను నడుపుతూనే ఉండాలి అన్న తమ సంకల్పాన్ని కొంతవరకు నెరవేర్చుకొన్నారు.

సమ్మెలో పాల్గొనవలసిందని పనివారిని ఒత్తిడి చేశారనీ, రెచ్చగొట్టారనే ఆరోపణంపై 12 మంది రైల్వే ఉద్యోగులను రైల్వే అధికారులు అరెస్టు చేశారు. నేటి సాయంత్రంవరకు అనాదనీయ సంఘటనేలేవి సంభవించలేదు.

ఎంతమేరకు సమ్మె జరిగినదనే విషయంలో రైల్వే అధికారులు, సిబ్బంది నాయకులు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేసినప్పటికీ రిల్వేంపెన, సాధారణ పజాజీవితంపై సమ్మె ప్రభావం ఉన్నదనే విషయం స్పష్టం.

"మేము నడపదలచుకొన్న ట్రెయిన్లన్నిటిని" నడపాచని రెల్వే అధికారులు ప్రకటించగా సమ్మెపిలుపును సిబ్బంది బ్రహ్మాండంగా అందుకొన్నారని యూనియన్ నాయకులు తెలుపుతున్నారు

బొంబాయి: ఢిల్లీ వాల్వేర్, విజయవాడ నుండి రావలసిన ట్రెయిన్లు సికిందరాబాద్‌కు నేడు కాలంలో చేరుకొన్నాయి. కొన్ని ట్రెయిను సయాద పోలీసు కాపలాతో ఇక్కడినుండి బయలు దేరాయి. నగరంలోని సబర్బన్ ట్రెయిన్లు విరివిగా నడిచాయి.

ప్రయాణీకులకన్నా ఎక్కువ సంఖ్య పోలీసు బలగం

విజయవాడ పాసింజర్ ట్రెయిన్ ఉదయం 9—45కు. గోల్కొండ పెక్స్ పేస్ 8—45 గంటలకు, బొంబాయి ఎక్స్‌ప్రెస్ 8—20 గంటలకు బయలుదేరాయి, అయితే ఆ ట్రెయిన్లలో బహుకొద్దిమంది ప్రయాణీకులు మాత్రమే ఉన్నారు. పోలీసులు ట్రెయిన్లలో, పాట్‌ఫారంమీద పెద్ద సంఖ్యలో ఉన్నారు. మామూలుగా ట్రెయిన్ బయలుదేరే సమయాలో పాట్‌ఫారంమీద ఉండే సందడి లేనేలేదు.

మొత్తం నాలుగు డివిజన్లలోను సగటు హాజరుతీసన్న తక్కువ సంఖ్యలో సిబ్బంది నేడు పనికి హాజరైనారని రైల్వే అధికారులు తెలిపారు.

సికిందరాబాద్ డివిజన్‌లో 98 శాతం పలమ్ డివిజన్‌లో 94 శాతం, షోలాపూర్ 91 శాతం, విజయవాడ డివిజన్‌లో 75 శాతం సిబ్బంది పనికి హాజరైనట్లు అధికార ప్రకటన పేర్కొంటున్నది.

రైల్వే నిలయంలోని కార్యాలయాలు లాలాగుడా కార్యాగారాలలో పనికి హాజరైన సిబ్బంది స్వల్పమేనని అధికారులు

(మిగతా 2వ పేజీలో)

సమ్మెపై చర్చకు నిరాకరించడం, పార్లమెంట్ లోప్రతిపక్షాలవాకౌట్

న్యూఢిల్లీ మే 8 (పి టి ఐ)

రైల్వే సమ్మె పరిస్థితిపై చర్చ జరపడానికి అవకాశమివ్వనందుకు నిరసనగా పార్లమెంటు ఉభయ సభలలో నేడు గందరగోళం జరిగి విరామం ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు

లోక్‌సభలో వాయిదా తీర్మానం ద్వారా ఈ అంశంపై చర్చ లేవదీయడానికి విపక్ష సభ్యులు పట్టుపట్టారు. ప్రతిపక్ష పార్టీల వారు 65 నిమిషాలపాటు పయత్నం చేశారు.

ఈ అంశంపై కొన్ని రోజుల క్రితమే

(మిగతా 2వ పేజీలో

మరి 9 మంది బీహార్ శాసనసభ్యులరాజీనామా

పాట్నా, మే 8 (పి టి ఐ)

బీహార్ విధాన సభ జనసంఘ లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ బిజయ్ కుమారి మిశ్రానాయకత్వాన తొమ్మిదిమందిసభ్యులు తమ సభ్యత్వానికి రాజీనామా లేఖలను స్పీకర్ శ్రీ హరినాథ్ మిశ్రాకు సమర్పించారు.

వారి రాజీనామాలు సవ్యంగాఉన్నాయనీ స్పీకర్ ఆమోదించారు ఎన్నికల కమిషనుకు తెలియపరచ వలసిందిగా ఆయన కార్యదర్శిని కోరారు.

నిన్న తమ పార్టీకి చెందిన 18 మంది సభ్యులు రాజీనామాలను శ్రీ మిశ్రాకు సమర్పించారు.

ఆయా సభ్యులు తమ స్వదస్తూరితో వ్రాసి స్వయంగా సమర్పించిన రాజీనామా లేఖలను మాత్రమే ఆమోదించ వలసిందని స్పీకర్ తెలిపారు.

అదుగురు ఎస్. ఎస్. పి. సభ్యులు తమ రాజీనామాలను నిన్న స్పీకర్‌కు సమర్పించారు

బీహార్ విధానసభలో జనసంఘసభ్యుల మొత్తం 34 మంది ఉన్నారు.

బ్రిజ్‌రాజ్ సింగ్‌కు లోక్‌సభ జోహార్లు

న్యూఢిల్లీ, మే 8 (పి టి ఐ)

ఇటీవల మృతిచెందిన సోషలిస్టుపార్టీ నాయకుడు బ్రిజ్‌రాజ్‌సింగ్‌కు చి తరంజన్‌దాస్ సతి జనశాంతిలేనికి లోక్‌సభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది,

అరబ్ శిఖరాగ్ర సభకై సిరియా అభ్యర్థన

డెమాస్కస్, మే 8 (రాయిటర్)

పశ్చిమాసియా పరిస్థితి దర్శించే నిమిత్తం వీలైనంత త్వరగా అరబ్‌రాజ్యాల శిఖరాగ్ర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిరియా నేడు కోరినది.

వివిధ అరబ్‌దేశాల ప్రభుత్వాలను సంప్రదించి అరబ్‌లీగ్ కార్యాలయం ఈ సమావేశానికి తేదీ నిర్ణయిస్తుందని సిరియా అధికార ప్రతినిధి వివరించారు.

అన్ని అరబ్‌దేశాలరాజులు, అధ్యక్షులు తప్పకుండా హాజరుకావాలని కోరగలమని అయన అన్నారు.

అన్నిరూట్లలో అదనపు బస్సులు నడుపడానికి కార్పొరేషన్ ఆదేశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 8

రైల్వే ఉద్యోగుల సమ్మెవల్ల చిక్కుపడిపోయే ప్రయాణీకులను తరిగమ్యస్థానాలకు దేర్చడానికై గరిష్ఠ స్థాయిలో సౌకర్యాలు కల్పించ వలసివచ్చినదిగా సేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అధికారులు తమ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.

రాజీనామాకైశాసన సభ్యులపై ఒత్తిడి నిరోధానికి బిల్లు

లోక్‌సభ ఆమోదం: ప్రతిపక్షాలు వాకౌట్

న్యూఢిల్లీ, మే 8 (పి.టి.ఐ)

శాసన సభ్యులను ఒత్తిడిచేసి రాజీనామా చేయించడాన్ని నిరోధించడానికి విలుగు నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ (39వ) బిల్లును సభ ఆమోదించింది ఈ సందర్భంలో ప్రతిపక్షాల సభ్యులందరూ సభ నుండి వాకౌట్ చేశారు.

బిల్లుకు అనుకూలంగా 308 వోట్లురాగా వ్యతిరేకంగా ఒక్క వోటు మాత్రమే వచ్చింది.

ఏ శాసనసభ్యుని రాజీనామాయైనా నిజమైనదీ, స్వయం ప్రేరణతో సమర్పించినదీ కాదని సభాధ్యక్షునికిగాని స్పీకరుకుగాని నమ్మకంకలిగిన పక్షంలో ఆ రాజీనామాను ఆమోదించకుండా ఉండడానికి ఈ సవరణ బిల్లు అవకాశం కల్పిస్తున్నది.

ఈ రోజే ఈ బిలును ఆమోదింప జేయాలి

(మిగతా 2వ పేజీలో)

కేంద్ర విశ్వవిద్యాలయం బిల్లు పార్లమెంట్ వచ్చే సమావేశంలో ప్రతిపాదన

(ఆంధ్రభూమి విలేఖరి)
న్యూఢిల్లీ, మే 8

హైదరాబాద్ నగరంలో కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించిన బిలును కేంద్ర మంత్రివర్గంపరిశీలిస్తున్నది. పార్లమెంట్ వచ్చే సమావేశాలలో యీ బిల్లును ప్రవేశ పెడతారు.

అరుమూత్రాల పథకం అమలుకు అవసరమైన రాజ్యాంగ సవరణను వివిధ రాష్ట్రాల శాసనసభలు ధృవీకరించడంలో జాప్యం జరిగినదని ఇక ఇప్పుడు యీ లాంఛనాలు పూర్తయ్యాయి కాబట్టి కేంద్ర ప్రభుత్వం బిల్లు పరిశీలనకు స్వీకరించడం సాధ్యమైనదని అభిజ్ఞవర్గాలద్వారా తెలియ వచ్చినది.

హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోయే కేంద్ర విశ్వవిద్యాలయం జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం మాదిరిగానే ఉంటుందని ఇతర రాష్ట్రాల విద్యార్థులు విదేశాల విద్యార్థులుకూడా యీ యూనివర్సిటీలో చేరవచ్చునని తెలుస్తున్నది.

ప్రెవల్ ఆఫీసర్ నియామకానికై విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు చేసిన విజ్ఞాపనను కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు అంగీకరించవచ్చు. శ్రీ కృష్ణారావు నేడు కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్‌హసన్‌ను కలుసుకున్నారు.

మంత్రిమండలి శ్రీ జంగం వెంగళరావు రాష్ట్ర విధానసభ్యత్వ ఎన్నికలకుకాంగ్రెస్ పార్టి అభ్యర్థుల జాబితానుగూర్చి పార్టి అధిష్ఠానవర్గంతో చర్చించడానికై నేడిక్కడికి వచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని నేడు మధ్యాహ్నం కలుసుకున్నారు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్‌రావ్ శర్మ ఇతర కేంద్రనాయకులతో కూడా ఆయన చర్చలు జరిపారు.

టూత్‌పేస్ట్ ధర పెరుగుతుంది..

PASTE
ఫారూకీ పండ్లపొడి మీ డబ్బును లేదా చేస్తుంది, మీ పండ్లను కాపాడుతుంది

పళ్ళను చాలాకాలం వరకు దృఢంగా బలపరుస్తుంది
తయారు చేయువారు
కార్ఖానా జిందా తిలిస్మాత్
అంబర్‌పేట్, హైదరాబాద్

FAROOKY TOOTH POWDER

ఎప్పుడూ పారూకీ పండ్లపొడిని వాడితే మీ పళ్లు తెల్లగానూ, దృఢంగానూ ఉంటాయి. పారూకీ పండ్లపొడి వలన మీ చిగుళ్ళు గట్టి పడతాయి దంత వ్యాధులను అరికట్టండి. పారూకీ పండ్లపొడి వాడి దివ్యమైన ఆదా చేయండి

KALPA/KZT/TGI/74

పంచాంగం

గురువారం, మే 9

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనంద నామ సంవత్సర వైశాఖశుక్లతదియ సాయంత్రం గం. 4.48 నిముషాలవరకు తదుపరి చవితి జ్యేష్ఠ మధ్యాహ్నం గం. 2.55 నిముషాలవరకు తర్వాత మూలనక్షత్రం రాత్రి గం. 11.44 నిముషాల నుండి గం. 1.29 నిముషాలవరకు.

దినఫలితం: సర్వసాధారణముగా గుర్తించ

ఉదయము కిరాణారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకూ, స్నేహితులవల్లకూ శుభము.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపార ఒప్పందములకూ, గృహముల కూములు కొనుగోలు చేయుటకూ, అపారంగ సఫలతకూ శుభము

వ్యాపార రంగం:- కొంత లాభములు సాధుల షేధర పెరుగును. మూలధనం మాత్రి గింజలు, పత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 9 మే 1974

పాలసీ కొరత

మొన్న ఢిల్లీలో విలేకరుల గోష్ఠిలోమాట్లాడుతూ కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండేగారు "మిగులు బియ్యంనిల్వలు అపారంగా ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు విపరీతమయిన కొరత అనుభవిస్తున్న కేరళకు భారీ సహాయం చేయగలవు" అన్నారు:- అంతటితో ఆగలేదు:- ఉభయ రాష్ట్రాలూ తమ మిగులు ధాన్యాన్ని కేరళతో పంచుకోవడానికి కేంద్రం రెండింటిమీదా ఒత్తిడి తెస్తుందన్నారు:- "అపారమైన" మిగులు ధాన్యమా మంత్రి సత్తమా! అసక్తిదాయకంగానే మాట్లాడారుగాని ఇవాళ భారత దేశంలో మిగులుధాన్యాలు అపారంగాడున్న రాష్ట్రం ఒక్కటైనా లేదు:- ఆంధ్రప్రదేశ్‌లో తగుపాటి నిల్వలున్నమాట వాస్తవమే:- అవికూడా నిన్నటితో పోలిస్తే నేడు నయం అన్నంత వరకే:- 1972, 73 సంవత్సరాలలో ఈరాష్ట్రంలో తాండవించిన కరువుకాటకాలు మంత్రిగారు ఇంతలోనే విస్మరించారా? అప్పట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరువు బాధితుల సహాయార్థం కోట్లకొలదిరూపాయలు వెచ్చించాయి - ఆనాటి దెబ్బనుండి వ్యవసాయదారులు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు - కరువు తర్వాత కిందటి సంవత్సరమే కాస్త సంతృప్తికరంగా వానలు పడ్డాయి:- మున్ముందు ఎలా ఉంటుందో చెప్పలేము:- అంత మాత్రాన కేరళరాష్ట్రానికి సహాయం చేయకూడదని కాదు:- వీలయినంత భారీ సహాయం విధిగా అందించాలి:- అది విషయాంతరం,- అంతేగాక తమిళనాడూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కేరళకు దొంగచాటుగా బియ్యాన్ని తరలించే వ్యాపారకార్యక్రమం జయప్రదంగా సాగుతున్నదని షిండేగారు తెలుసుకుంటే మంచిది - దొంగచాటు దేరవేత వ్యాపారంలో బోలెడంత లాభం వస్తున్నది:- నేటినైతిక ప్రమాణాల ప్రకారం దొంగచాటు వ్యాపారం అవినీతికరం కాదు:- దొరికిపోతేనే దిక్కు వస్తుంది:- అలాంటి భయంకూడా అంతగాలేదు:- ప్రభుత్వోద్యోగులు ఇలాంటి విషయాలలో దొంగచాటు వ్యాపారులకు కావలసినంత సహాయము అందిస్తుంటారు:- దీనివల్ల రాష్ట్ర ప్రజలకు చిక్కులు వచ్చినా భరించాలి, తప్పదు:- ఇక్కడ మార్కెట్లలో బియ్యం ధర పెరుగుతుంది:- ప్రజలకు తద్వారా మితభోజనం అలవాటు చేస్తుంది:- ఇంతకూ ఆంధ్రప్రదేశ్‌లో అపారంగా బియ్యం మిగుళ్లు ఉన్నాయని షిండేగారికి ఎలా తెలుసు? పిట్టజోస్యంద్వారా తెలుసుకున్నారా? ఒక్క కేరళ కేగాక పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్నాటక పాంతాలకుకూడా భారీగా బియ్యం దొంగ రవాణా అవుతున్నవి:- అమేరకు షిండేగారి బరువు బాధ్యతలు తగ్గినట్లే భావించాలి:- ఆయా రాష్ట్రాలను అదుకోవడానికి ఆయన ఎక్కువగా శ్రమించనక్కరలేదు:- షిండే, ఫక్రుద్దీన్ అలీ అహమద్ గారలు నిజానికి చక్కనిజోడి - చాలా కాలం నుండి ఇద్దరూ కలిసి కేంద్ర ఆహార శాఖను నిర్వహిస్తున్నారుగాని ఇంత వరకూ ఆహార సమస్య విషయంలో వాళ్లకు సరియైన అవగాహన రాలేదు:- సమస్య పరిష్కారానికి ఒక్క ఆలోచన కూడా వాళ్లకి స్ఫురించలేదు:-

దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులను త్వరలో సమావేశపరచి దక్షిణ ఆహార మండలం పునరుద్ధరణ విషయంలోచర్చలు జరపదలచినట్టు షిండేగారు ప్రకటించారు:- వచ్చే శరీఫ్‌పంట అనంతరం దక్షిణఆహార "జోన్" పునరుద్ధరిస్తారట:- దాని అవసరం ఎమి వచ్చిందో షిండేగారు వివరించలేదు:- లోగడ ఈ ప్రయోగం చేసిచూశారు:- అది శాస్త్రా విఫలమైనది:- మళ్లీ అదే పొరపాటుచేయడం దేనికి? కేరళను ఆదుకోవడమే ముఖ్యోద్దేశమయితే వేరే మార్గాలున్నాయి:- ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులను కలుసుకొని ప్రభుత్వ స్థాయిలో బియ్యం క్రయ విక్రయాలు జరిగే అవకాశాలను చర్చించవలసిందిగా కేరళ ముఖ్యమంత్రిని షిండేగారు ఆదేశించారట:- ఒక ప్రభుత్వం మరొక ప్రభుత్వానికి సరుకు విక్రయిస్తే అంతర్-రాష్ట్ర రవాణాను కేంద్రం అనుమతిస్తుందట:- సంతోషం అయితే చిన్న గమనిక:- ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం "ప్రొక్యూర్‌మెంటు" ఇటీవలే ముగిసింది:- ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాలు ఇంచుమించు నెరవేరాయి:- వ్యవసాయదారుల్ని మార్కెట్టునూ అంతటితో కరుణించి వదలేయడం మంచిది కాని కేరళకు సరఫరా పేరిట రెండో తడవ "ప్రొక్యూర్‌మెంటు" ప్రారంభిస్తే రాష్ట్ర ప్రజల అవసరాలకే ముప్పు రావచ్చును:- వచ్చేపంట కాలం తర్వాత మిగులు ధాన్యం ఎంతఉంటుందో ఇవాళ అంచనా వేయడం ఎవరితరమూకాదు - అంతేగాక రాష్ట్ర రైతాంగం సకాలంలో ఎరువులు దొరక్క నానా యాతనలూ పడుతున్నారు:- వ్యవసాయ రంగంలో పెట్టుబడులు తగ్గుతూ వస్తున్నాయి:- వరుసగా రెండు సంవత్సరాలకరువుతరువాత రైతులు ఇప్పుడిప్పుడే కాస్త ఊపిరిపీల్చుకొంటున్నారు - వాళ్లనింకా వేధించడం సబబుకాదు:- కేరళకు ఆహార సరఫరా బాధ్యతను కేంద్రం వదలించుకోవడానికి, ఆంధ్రలోనూ తమిళనాడులోనూ అపారమయిన ధాన్యం నిల్వలున్నాయని ఏకరువుపెట్టడం అసందర్భం:- ముందుగా శాంతం తనదగరున్న నిల్వలను కేరళకు అందించాలి:- ఆహార కార్పొరేషన్‌వారి దగ్గర తోలెడంత సరుకుఉందని అయిదుమాసాల వరకూ కేరళకు సరఫరా చేయవచ్చుననీ కేంద్ర ప్రభుత్వమే హామీ ఇచ్చింది - అర్థాంతరంగా దారిమళ్ళించి సరఫరాబాధ్యతను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లకు అంటగట్టడానికి ప్రయత్నించడంలో అంతరార్థం ఏమిటి? దొంగచాటు వ్యాపారం ఎతాగూ యథేచ్ఛగా సాగుతున్నది:- ఆ వ్యాపారులకు రాజకీయ పెత్తందార్ల అండదండలున్నాయి - ఈ విషయంలో ప్రభుత్వ పాలసీ ఎమిటి? వ్యవహారాన్ని మరింత అయోమయం చేయడం సులభం:- ప్రజాజీవనకరమైన పాలసీని ఆచరణలో పెట్టలేని ప్రభుత్వాలువిధానాలను గడియ గడియకూ మారుస్తూ పోతే ఆహార రంగం మరింత అస్వవ్యస్తమవుతుంది:- ఒక్కసారి వర్షాలు బాగా పడినంత మాత్రాన పండుగ కానేరదు:- ఆంధ్ర రాష్ట్రంలోనే కొరత ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి:- ముందు వాటిని ఆదుకోవాలి:- అపారంగా బియ్యం నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రిగారే ప్రచారం చేయడం బాధ్యతారాహిత్య మనిపించుకొంటుంది:- మొత్తం భారతదేశమే తిండి కరువు నెదుర్కొంటున్నది:- అయ్యిబాబ్లు ఏంజెస్తున్నారయ్యా అంటే జేసిన తప్పులు దిద్దుకొంటున్నారన్న సామెతకూడా ఇక్కడ పనిచేస్తుంది:- ఎంతేతంటే చేసిన తప్పులు దిద్దుకోవడానికి కేంద్రప్రభుత్వం కొత్త తప్పులు చేస్తున్నది:- తిండి కొరతకంటె దుర్భరమైనది పాలసీ కొరత.

రైల్వే సిబ్బంది సమ్మె ప్రారంభం

(1వ పేజీ తరువాయి)

పిర్యాదు చేశారు. సిలా డివిజన్‌లో బెయిన్ సర్వీసులకు అంతరాయం కలిగింది.

మార్చిన పద్ధతిలో బ్రేయిన్ సర్వీసుల నిర్వహణ

సమ్మెను దృష్టిలో ఉంచుకొని పెక్కు బ్రేయిన్లను రద్దుచేసి మార్పులతో రూపొందించిన పద్ధతిలో ప్రయాణీకుల బ్రేయిన్లను రైల్వేలు నడిపాయి.

అయితే ముఖ్యమైన పెక్కు బ్రేయిన్లు సర్వీసులు యథాప్రకారం నడుస్తున్నాయి. సరుకులు కూడా ఎంతో అస్వస్థంగా నడుస్తున్నవి

వాడకం వస్తువుల ధరలు పెరుగుదల

సమ్మె వల్ల బ్రేయిన్ రాకపోకల విధ్వంసం కారణంగా పెక్కు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం ప్రారంభమైనది. ఇప్పటికే పెక్కు రకాల వస్తువులు బహిరంగ మార్కెట్ల నుండి అజ్ఞాతం వారానికి పోయాయి.

పలువురు ఉద్యోగులబర్తరఫ్

దేశ వ్యాప్తంగా రైల్వే సిబ్బంది జారీ చేయబడిన ఆదేశాలకు అనుగుణంగా సాగుతూనే ఉన్నాయి. ఉత్తర రైల్వేలోని 176 మందిని అరెస్టుచేశారు. ఉత్తర రైల్వేలో 80మంది పని జారీని బర్తరఫ్ చేశారు

వివిధ రైల్వేలలో పలువురిని సమ్మెలో పాల్గొన్నందుకు సమ్మెకు ఇతరులను పురికొల్పినందుకు బర్తరఫ్ చేశారు సాటి ఉద్యోగులపై దాడి, దౌర్జన్యం చేసినేరంపై కొందరికి కారాగార శిక్షలు విధించారు.

బ్రేయిన్ రాకపోకలకు ఢిల్లీలో అంతరాయం

ఢిల్లీ నగరంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగినది. దేశ వ్యాప్తంగా నేడు పాల్గొంటున్న సమ్మెలో నగరంలోని 15 వేల మంది రైల్వే సిబ్బందికూడా చేరడంతో వివిధ రైల్వే కార్యాలయాలలో పని స్తంభించిపోయినది

రైలు భవనంలో మినిస్టీరియల్ సిబ్బంది సమ్మెలో చేరకపోవడంవల్ల పని మామూలుగా జరుగుతున్నది

ఢిల్లీ మెయిన్ స్టేషన్, ఉత్తర రైల్వే పరాన కేంద్రం, డివిజనల్ సూపరింటెండెంట్ కార్యాలయం సిబ్బంది సమ్మె చేస్తున్నది ఢిల్లీ 15 కిలోమీటర్లదాటి తూర్పు బాద్ మార్షలింగ్ యార్డులో పనిచేస్తున్నారు కాని, ప్రాంతీయ సెక్షన్ గూడ్స్ బ్రేయిన్ రాకపోకలను నిర్వహిస్తున్నది.

సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగులు తమ స్థానాలలో సమ్మెకాలాలు అరెస్టు తప్పించుకోవడానికి పలువురు అజ్ఞాతంగా దేశస్థానాలలోనే తిరుగాడుతున్నారు.

సమ్మెలో పాల్గొనని రైల్వే మంత్రిత్వశాఖ ఉద్యోగులు నేడు మధ్యాహ్న భోజన సమయంలో "సంపూర్ణ ప్రదర్శనలు" జరిపారు

బొంబాయి డివిజన్‌లో రాకపోకల స్థంభన

బొంబాయి డివిజన్‌లోని పశ్చిమ, మధ్య రైల్వేల రెండింటిలోను సమ్మె మొదటిరోజు నేడు బ్రేయిన్ రాకపోకలు దాదాపు స్థంభించిపోయాయి అయితే ఇతర డివిజన్లలో బ్రేయిన్ రాకపోకలు మామూలుగానే జరుగుతున్నాయని ఉభయ రైల్వేల జనరల్ మేనేజరులు చెప్పారు

బొంబాయి నుండి బ్రేయిన్లు నాసిక్ పూనా సేవన్లలో నిలిపివేసి, వెనుకకు తిరుగు ప్రయాణంలో కంపుతున్నట్లు మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ మెహతా చెప్పారు. ఈ సెక్షన్లలో గూడ్స్ బ్రేయిన్ల రాకపోకలు కూడా "అనుకున్నట్లు" జరుగుతున్నాయని శ్రీ మెహతా చెప్పారు.

రైల్వేజనరల్‌గా పనిచేసిన గూడ్స్ బ్రేయిన్లు ప్రయాణీకుల రైళ్ళలో 70 శాతం నడుస్తున్నాయని పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎ. కె. గుప్తా చెప్పారు.

పశ్చిమ, మధ్య రైల్వేలు రెండింటిలోను లోకల్ రైళ్లు నడవడం లేదు. అయితే డీసెల్ ఇంజన్లు మూడూలు రెండు పెట్టెలతో కొన్ని లోకల్ రైళ్ళన్నా నడిపాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు పాంతీయ సైనిక దళాల సహాయంతో రేపు లోకల్ రైళ్లు నడుపుతారని తెలుస్తున్నది

సోమవారమిలో, ప్రాంతీయ మెయిల్ నేడు సాయంత్రం లోపాయి సెంట్రల్ సేవనకు లేదాయి విశాఖపట్నం న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ బ్రేయిను నేడిరాత్రి బయలుదేరి వెళ్ళాయి

బొంబాయి డివిజన్‌లో పనిచేస్తున్న మంది ఉద్యోగులు మాత్రమే నేడు పనికి హాజరైనారని అయితే పశ్చిమ రైల్వే మొత్తంమీద 55 శాతం మంది ఉద్యోగులు పనికి హాజరైనారని శ్రీ మెహతా చెప్పారు

అజ్మీర్, కోటా రైల్వే వర్క్‌షాప్‌లో పని పూర్తిగా స్థంభించిపోయినది

బొంబాయిలో సిబ్బంది హాంగీ "బామ్ మామ్ తమే" అని అంటే మిగిలిన నాలుగు దినములలోను బాగా జాగ్రత్తపడి చర్చలు జరిగినట్లు ఫిర్యాదులేవీగాలేవని మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

దక్షిణరైల్వేలో పెక్కు మంది పనికి హాజరైనట్టు ప్రకటన

పెరంబూర్ పోలీసు తెలుపుదినాలని సూర్ వర్క్‌షాప్‌లో మినహా మిగిలిన రైల్వే కార్యాలయాలలో నేడు 15 శాతం మంది ఉద్యోగులు మాత్రమే పనికి హాజరు అయినట్లు అధికారులు ప్రకటించారు అయితే పెరంబూర్ వర్క్‌షాప్‌లో ఎనభైమంది పనికి హాజరైనారని చెప్పడానికి అధికారులు నిరాకరించారు.

ఇండస్ట్రియల్ కోర్ ఫ్యాక్టరీలో సమ్మె పూర్తిగా జరిగినది.

రైల్వే సదన కేంద్రంలోను మద్రాస్ డివిజనల్ కేంద్రంలోను దాదాపు అందరూ పనికి హాజరైనారు. ఈ కార్యాలయాల వద్ద సి ఆర్ పి దళాల కాపలా ఏర్పాటుచేశారు

అయితే అలపుజా-ఎర్నాకులం మెమూ రైలులో 70 శాతం మంది సమ్మె చేస్తున్నారు టికూర్ షెడ్‌లోకూడా సమ్మె పూర్తిగా జరిగినది

మద్రాస్‌లో నామమాత్రంగా లోకల్ ఎంక్వైరీ బ్రేయిను నడిపారు

తిరుచినాపల్లిలో శాంతి వరకు 981 మంది రైల్వే సమ్మె సందర్భంగా అరెస్టు చేశారు.

నాయకుల ప్రకటన

జాతీయ సమన్వయ సంఘం దక్షిణ మండలం కన్వీనర్ శ్రీ ఎం. నారాయణ ఒక ప్రకటనచేస్తూ మార్షలింగ్ యార్డులో పని స్తంభించిపోయిందని చెప్పారు లోకోషెడులలో అధికారులకే ఇంజన్లు చలరిపోయాయని పని చేయడం లేదని ఆయన అన్నారు.

దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ ప్రకటన ఆయన సవాలుచేశారు. తిరువిరావలి మధురై ఉలవకోట డివిజన్లలో సమ్మె "సంపూర్ణం"గా జరిగినదని శ్రీ కె. ఎ. నంబియార్ చెప్పారు

దక్షిణ రైల్వేలో నేడు 48 మందిని అరెస్టు చేశారు

తూర్పు ఆగ్నేయ రైల్వేలు

తూర్పు, ఆగ్నేయ రైల్వేలలో సిబ్బంది సమ్మె ప్రభావం అతి స్వల్పంగా ఉన్నది.

దూర ప్రాంతపు ఎక్స్‌ప్రెస్ బ్రేయిను లోకల్ రైళ్ళు మామూలుగా నడుస్తున్నాయని రెండు రైల్వేల ప్రతినిధులు చెప్పారు.

ఆగ్నేయ రైల్వేలో ఎనిమిది దూర ప్రాంతపు బ్రేయిను హౌరాసేవన్ తీరుగాని తిరుగు ప్రయాణం చేస్తున్నాయి. హౌరా పూరీ, హౌరా - మద్రాస్ మెయిల్ బ్రేయిన్లు మామూలుగా నడుస్తున్నాయి.

తూర్పు రైల్వేలో 50 బ్రేయిన్లు నడుస్తున్నాయి. పిరిలాఎక్స్‌ప్రెస్ ఢిల్లీ-హౌరా జనతాఎక్స్‌ప్రెస్ మామూలుగా నడుస్తున్నాయని అధికార ప్రతినిధి చెప్పారు.

పియలాసెక్షన్‌లో ఎప్పటికీ తొలగించడం, హింసకాండ వలితంగా సమర్పన్ రైళ్ళ రాకపోకలకు కొంత అంతరాయం కలిగినది.

తూర్పు సరిహద్దు రైల్వేలో ఐదు మెయిల్ ఎక్స్‌ప్రెస్ బ్రేయిను నడుస్తున్నాయి సిబ్బంది హాజరు కాలా నిరాశాజనకంగా ఉన్నదని, రెండు గూడ్సు బ్రేయిను తూర్పు నడవడానికి యత్నాలు జరుగుతున్నాయని అధికార ప్రతినిధి చెప్పారు. నోటీసు ఇవ్వకుండా లోకోరన్నింగ్‌సిబ్బంది సమ్మెలో పాల్గొన్నట్టు ఆయన చెప్పారు.

బీహార్‌లో రైల్వేసిబ్బంది సమ్మె ప్రభావం బాగా కనపడుతున్నది. హౌరా - అమృతసర్ మెయిల్ మినహా మిగిలిన బ్రేయిను నడవడంలేదు.

మధ్య ప్రదేశ్, పంజాబ్ హరియానా ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో సమ్మె ప్రభావం అంతగా కనపడటంలేదు.

మధ్య ప్రదేశ్, పంజాబ్ హరియానా ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో సమ్మె ప్రభావం అంతగా కనపడటంలేదు.

దక్షిణమధ్యరైల్వేలో సమ్మె పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

ఒప్పుకొన్నారు

రైల్వే సిలయంలో 80 శాతం సిబ్బంది ఉద్యోగానికి హాజరైనారు మధ్యాహ్నానికి 35 శాతానికి పెరిగినది అధికారులు తలపెట్టిన లాలాగూడా వర్క్‌షాప్‌లోని 3700 మంది పనివారిలో 800 మంది మాత్రమే డ్యూటీకి హాజరైనారు

ఆహార కార్యాలయం, పెట్రోలు, ఎరువులపంది అత్యవసర వస్తువుల రవాణాకు గూడ్స్ బ్రేయిన్ సర్వీసులు తాడుపుతున్నాయని కూడా అధికారులు పేర్కొన్నారు

విజయవాడలోని రైల్వే గూడ్స్ యార్డు సమ్మెలో పాల్గొనడం లేదని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు తెలిపారు

తోలోసేడకూ రెండిని బ్రేయిను నడిపే సిబ్బంది పూర్తిగా పనిచేసూ బ్రేయిన్ సర్వీసులు నిర్వహణలో అధికారులకు తోడ్పడుతున్నారు

సమ్మెలో ఉంటున్న సిబ్బందికి చైతన్య అభివందనలు

రైల్వే సిబ్బంది పోరాట జోనల్ సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ ఎ. పి. కె. దేవన్ నిరంతర పిలుపును మన్నించి అడుకున్నదుకు రైల్వే సిబ్బందిని అభినందించారు

లాలాగూడా వర్క్‌షాప్, ఎన్. టి. వర్క్‌షాప్ స్టోర్స్‌శాఖ రైల్ నిలయం డివిజనల్ ఆఫీసు ఏ ఏ సి ఎం కార్యాలయం సిబ్బంది అంతా పనిచేసినిసి సమ్మెలో తమ సానుభూతి లో "కోవెడ్ సిబ్బంది 90 శాతం సమ్మె" చేస్తున్నారని అయన పేర్కొన్నారు

హబీ విజయవాడ డివిజన్‌లోని లోకోషెడ్ వర్క్‌షాపులలో 60శాతం పనివారు సమ్మెలో పాల్గొంటున్నారని అధికారులలో పని చేసే వారిలో 90 శాతం సమ్మె చేస్తున్నారని అయన తెలిపారు

సమ్మెలో సంపూర్ణంగా పాల్గొంటున్నందుకు పని వారిని దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం అభినందించింది.

300 మంది అరెసు

జోన్ మొత్తంలో పరిస్థితి పశాంతంగా ఉన్నదని పోలీసు వర్గాలు తెలిపాయి ఈ నెల 2వ తేదీ నుండి 300 మంది రైల్వే పని వారిని తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. అందులో 176 మందిని అంతరంగిక భద్రతా చట్టం కింద అరెస్టు చేశారు

నిర్మానుష్యంగా ఉన్న కార్యాలయాలు

కొందరు పరికి విలేకరులు బృందం, దక్షిణ మధ్య రైల్వే కేంద్ర కార్యాలయమైన రైల్ నిలయం, పరిసర కార్యాలయాలు దర్శించగా అవన్నీ నిర్మానుష్యంగా భారీ ఎత్తున పోలీసు కాపలాలో ఉన్నాయి

కాచిగూడా, సికింద్రాబాద్, కాజీపేట సీనలో కూడా ఏ విధమైన సందడి లేకుండా ఉన్నాయి.

పలువురు పశులు సికింద్రాబాద్ సేవనకు వచ్చిన బ్రేయిన రాకలో అంతరాయం గురించి ఎంక్వైరీ కౌంటర్ వద్ద విచారిస్తున్నారు.

పాట్ ఫారంమీద పోర్టర్లు పనిలేకుండా గడుపుతున్నారు "ఈ గడు రోజులో ఇలా జాగరుస్తుందో తెలియడంలేదు" అని ఒక రన్నారు.

ఇక సికింద్రాబాద్ సేవనకద రిక్షా, టాక్సీ, ఆటో డ్రైవరు పయాణికులకై ఎదురుచూస్తున్నారు. "బ్రేయిను నిదు కారణం నడదిగా అసక్తిగా మనంచున్న ప్రయాణికులు బ్రేయిన్లలో ప్రయాణించడానికి సంశయిస్తున్నందున, మేమూకూడా సమ్మెచేస్తున్నట్టుగా నేనున్నది" అని వారిలో ఒకరన్నారు

కేంటిన్, శీతల పానీయాల విక్రయదారుల వ్యాపారం కాలాతీతదెబ్బతిన్నా సేవనలో కావలాగా పెద్దసంఖ్యలో ఉన్న పోలీసుల వల్ల వారికి కొంత గిరాకి ఏర్పడింది.

సికింద్రాబాద్, విజయవాడ, రాజమండ్రి మొదలైన కేంద్రాలలో నాయకులు అరెస్టులు జరిగినా సమ్మెలో పాల్గొంటున్నందుకు రైల్వే సిబ్బంది పలినందినా దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ పధాన కార్యదర్శి శ్రీ బోళ్ళపల్లి సత్యనారాయణ ఒక ప్రకటన చేశారు. సమ్మె విచ్ఛిన్నకుట్రతో, అ పెండన్‌లతో బ్రేయిన్లు నడుపుతున్నట్టు రైల్వేఅధికారులు నాటకం ఆడుతున్నా సమ్మె నూటికి నూరుపాళ్ళు విజయవంతమైనదని ఆయన అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే సమ్మె పరిస్థితిని గురించి అవలు సమ్మె పిలుపును పనివారు తిరస్కరించారనీ అధికారులు, అద్భుతంగా సమ్మె పిలుపు నందుకొన్నారని నాయకులు చెబుతున్నదే గమనార్హం.

ఇజ్రెల్ నుండి సిరియాకు కిసింజర్ పయనం

జెరుసలేమ్, మే 8 (యు పి ఐ)

గోలాన్‌గుట్టల ప్రాంతంలో సంఘర్షణ నివారణ ప్రతిపాదనలపై ఇజ్రెలీ అభిప్రాయాలను తెలుసుకొని అమెరికా విదేశాంగమంత్రి కిసింజర్ నేడు సిరియాకు వెళ్ళారు. సిరియా అభిప్రాయాలను తెలుసుకొని తాను ఇజ్రేలుకు తిరిగిరాగలనని ఆయన ప్రకటించారు.

ప్రతిపక్షాల వాకౌట్

(1వ పేజీ తరువాయి)

భాయిదా తీర్మానం తర్వాతకు వచ్చినందున మళ్లీ అదే అంశంపై చర్చకు ఆస్కారం లేదని స్పీకర్ శ్రీ జి. యస్. ధిల్లాన్ రూలింగ్ ఇచ్చారు.

ఇదివరకు జరిగిన చర్చ శ్రీ జార్జి ఫెర్నాండెజ్, తదితరు రైల్వే నాయకుల అరెస్టుకు సంబంధించినదని ప్రతిపక్ష సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో స్పీకర్ ఏకీభవించలేదు. ఇద్దరు ఇండిపెండెంట్ సభ్యులు తప్ప ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు "పొంగ" అని కాంగ్రెస్ సభ్యుల వాణి హేళన చేశారు. నినాదాలు కూడా చేశారు

వాకౌట్ చేసిన లోక్‌సభ సభ్యులు కొన్ని నిముషాలు ఆగి మళ్లీ సభలోకి తిరిగివచ్చి శ్రీ మధులిమయే నాయకత్వంలో సభా కార్యక్రమానికి అంతరాయం కలిగించడం, పాల్గొనలేదు. ఆ సమయంలో వ్యవసాయ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే రాజ్యాంగం 356 వ సవరణ బిలుకు పతిపాదిస్తున్నారు.

రాజ్యసభలో ఉపాధ్యక్షుడు శ్రీ గోడే మురహరి కూడా పదవికి తాను రాజీనామా ఇస్తాడు. రాజ్యసభ కొనసాగడం లేదని అంటూ ప్రభుత్వమే ఈ విషయం మీద ఒక ప్రకటన చేసే బాగుంటుందని అన్నారు.

రాజ్యసభలో ఈ అంశాన్ని పశ్నోత్తరాల సమయానంతరం శ్రీ రంజిత్ పాలాయితే పస్తావనకు తెచ్చారు సమ్మె పరిస్థితిని చర్చించడానికి సభా కార్యక్రమాన్ని సస్పెండ్ చేయాలని ఆయన సూచించారు 30 సంవత్సరముండి రైల్వే పనివారు సమ్మె చేస్తున్నారని పద వేల మంది అరెసు చేసి జైలులో పెట్టారని ఆయన అన్నారు.

ఆర్. ఎస్. పి సభ్యుడు శ్రీ తిరుగడి పదుమ్ ఇతర పార్టీలు తీర్మానాలు శ్రీ విరేంద్ర మోపి సభ్య మూడు మూడు సార్లు వాయిదాలు అత్యవసర పరిస్థితి విధించినది గనక ప్రధాని స్వయంగా ప్రకటన చేసి తప్పనిసరి తృప్తి కలుగదని అన్నారు

లోక్‌సభలో దర్శను తీర్మానానికి మద్దతు చేసిన వారిలో శ్రీ ఎన్. ఎం. లింగన్నగౌడ్, శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ శ్రీ వాజపేయి శ్రీ త్రిత్రిమ్మయ్యబాసు శ్రీ యస్. ఎన్. మిశ్రా శ్రీ ఎం. సెజియన్ శ్రీ మధులిమయే శ్రీ సమర్ గుహ శ్రీ పీలూమోడీ ఉన్నారు

సమ్మె పూర్తిగా విజయవంతమైనదని పతిపక్ష సభ్యులు చేసిన పకటనను శ్రీ ఎ పి శర్మ శ్రీ పి ఆర్ దాస్ మున్షి తదితర కాంగ్రెస్ సభ్యులు ఖండించారు.

శ్రీ ఎ పి శర్మ "ఆరు దేశంలో ఎక్కడా సిబ్బంది రాకపోకలను నిలిపివేయలేదోయ్" అని అన్నారు

పతిపక్ష సభ్యులు: ఢిల్లీ సేవనకు వెళ్ళి మీరే చూచుకోండి అని అన్నారు

వేలాదిమంది రైల్వే ఉద్యోగులను అరెసు చేయడం జరిగినదని కూడా ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు

ఇదిసి డిటి సభ్యుడు శ్రీ పాలక్ అంటూ పతిపక్ష రైల్వే యూనియన్ రక్షణ [illegible] రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త ప్రభుత్వం ప్రకటన చేయాలని అడిగినదల్ల అన్నారు

ప్రకటన చేయాలని అడిగినదల్ల ప్రభుత్వం రక్షణమైన పనియనని, తారిలా చేయడమే సబబని అన్నారు.

తన సమాధానాన్ని బట్టి సమ్మె నూటికి నూరు పాళ్ళు విజయవంతమైనదని అయన అన్నారు. ప్రభుత్వం ప్రకటన చేస్తే వారు నిజాలు చెబుతున్నారా అబద్ధమాడుతున్నారా తెలుసుకోవచ్చునని అన్నారు.

అవసరమైతే గోధుమ సేకరణవిధానం మార్పు

రాజ్యసభలో పలువురి విమర్శపై మంత్రి షిండే ప్రకటన

న్యూఢిల్లీ, మే 8 (పి టి ఐ)

గోధుమ దోకు వ్యాపార స్వీకరణ విధానాన్ని కాదనూరు చేసారని రాజ్యసభలో నేడు పలువురు సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

అవిధానాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తూ ఉంటుందనీ, "అవసరమైనప్పుడు మార్పులు" చేస్తుందనీ ఆ విధానాన్ను ఎదుర్కొన్న వ్యవసాయ శాఖ సహాయమంత్రి ఎ. పి. షిండే చెప్పారు.

మారిన విధాన వైఖరిని గురించి ఇప్పుడే అంచనా వేయజాలమని అయన చెప్పారు మిగిలిన రాష్ట్రాలలో స్వేచ్ఛా మార్కెట్‌లో గోధుమ ధర పెరిగిన మాట వాస్తవమేనని అయన అంగీకరించారు. సేకరణ ధర, బారీ ధర హెచ్చించడం దానికి కారణం కావచ్చు. తరువు రాష్ట్రాలలో మాత్రం గోధుమ ధర తగ్గింది ఆ పాంతాలకు గోధుమ సరఫరా అయేందుకుమీదిగా 'ఆధారంగా పర్మిట్లు జారీచేయడానికి వీలవుతుందనీ, హర్యానా ముఖ్యమంత్రులు చెప్పినట్టుకూడా అయన చెప్పారు

ఆహార ధాన్యం వ్యాపారులకూ, రూపాయలకూ లాంగిపోయి దోకు వ్యాపారి స్వీకరణ విధానానికి ప్రభుత్వం స్వస్తి చెప్పగలదనే శ్రీ కృష్ణకాంత్ ప్రభుత్వ ఆలోచనను శ్రీ వి. డి. పూర్తిగా సమర్థిస్తున్నట్టు ఖండించారు.

ఉత్తర ప్రదేశ్ హర్యానా, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభిప్రాయాలను పట్టించుకోకుండా కేంద్రం తనంతట విధానాన్ని నిర్ణయించినదనే డాక్టర్ ఎమ్. ఎ అహ్మద్ ఆరోపణకూడా అయన ఖండించారు ముఖ్యమంత్రులు పాల్గొన్న సమావేశాలలో చర్చలు జరిగినమీదటే 'సమిష్టి'గా ఆ నిర్ణయం గైకొన్నట్టు అయన వివరించారు

పంజాబ్ పక్షాన పంజాబ్ మార్కెట్ కమిటీ గోధుమ దేనినమాట వాస్తవం కాదా అని మాజీ ముఖ్యమంత్రి గుర్నామ్‌సింగ్ ముసాఫిరీ, శ్రీ జి. ఎన్. ఆనంద్ పశ్నించారు. అది పతిఏడాదీ మారుతూ ఉంటుందనీ, ఇప్పుడే దానిపై ఒక నిర్ణయానికి వచ్చే వీలులేదని మంత్రి చెప్పారు.

మార్కెట్‌లో పరిస్థితి పరిస్థితి పరిణత

బహిరంగ ప్రకటన

సికింద్రాబాద్, రాజా మెడిలియార్ వీధిలో నెం.నం 6-4-96/4; శ్రీలక్ష్మీ శ్రీనివాస్ కాన్సర్వేట్స్ కంపెనీ 24.3.1974న తేదీనుండి మూసి వేయబడింది మరియు కంపెనీకి గల బాధ్యతలను నికింద్రాబాద్ నివాసులు, కంపెనీలోని భాగస్వాములయిన (1) బి. నరసింహారావు తండ్రి పేరు వీరాయ్య మరియు (2) సాలికెలింగయ్య తండ్రి పేరు బుచ్చయ్య ఇద్దరు స్వీకరించి యున్నారు. మిగిలిన భాగస్వాములు నర్సమ్మ (1) వేణుగోపాలరావు తండ్రి పేరు రంగయ్య (2) బసవపురం నివాసులు తండ్రి పేరు వీరాయ్య (3 తిప్పరి శ్రీనివాసులు తండ్రి పేరు బ్రహ్మయ్య మరియు సదగిరి పండరి తండ్రి పేరు రామయ్య (అందరూ సికింద్రాబాద్ నివాసులే) పేర కంపెనీ యొక్క కార్యకలాపాలను తండ్రి పేరు రామచంద్రన్ మొదలగు వారు తమ పేరు మీద తీసుకొన్నారు.

ఎం. సూర్యప్రకాష్ మరియు టి. ఆంజనేయులు
శ్రీలక్ష్మీ శ్రీనివాస కాన్సర్వేట్స్ కంపెనీకి అడ్వొకేట్లు

అర్చక పరీక్షలు
ముఖ్య ప్రకటన

1974 మే 13, 14, 15 తేదీలలో జరుగు ఆంధ్ర పరిషత్ పక్షాన అర్చక ఎగ్జామినేషన్సు లోపుగారిచే జరుపబడు అర్చక, ఆదాయ మహాదాయ పరీక్షలకు, హాజరగుటకు, హాల్ టికెట్లు ఆయా పరీక్షా కేంద్రములలో ది 11.5.1974న తేదీనుండి, సదరు కేంద్ర చీఫ్ సూపరింటెండెంటులనుండి తీసుకొనవచ్చును

1. సింహాచల పరీక్షా కేంద్రమునకు- చీఫ్ సూపరింటెండెంట్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం-సింహాచలం
2. తెనాలి పరీక్షా కేంద్రమునకు- చీఫ్ సూపరింటెండెంట్-అసిస్టెంటు కమీషనరు ఎండోమెంట్సు డిపార్టుమెంటు బాపట్ల
3. శ్రీ కాళహస్తి పరీక్షా కేంద్రమునకు- చీఫ్ సూపరింటెండెంట్- ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కాళహస్తీశ్వరస్వామి దేవస్థానం శ్రీ కాళహస్తి
4. యాదగిరిగుట్ట పరీక్షా కేంద్రమునకు- చీఫ్ సూపరింటెండెంట్- ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట.

ఇట్లు
(సం) అనుముల రామనాథశాస్త్రి
కార్యదర్శి
అర్చక ఎగ్జామినేషన్స్ బోర్డు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్
ప్రకటన

టెక్నికల్, స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్‌వారు 1974 జూన్ మాసంలో దిగువ తెల్పిన ప్రభుత్వ సాంకేతిక పరిషత్తులను విజయనగరము, విజయవాడ, కర్నూలు, హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లలోగల ప్రభుత్వ సంగీత మరియు నృత్యకళాశాలలో నిర్వహిస్తారు.

I కర్నాటక సంగీతము- ఓకల్ మరియు ఇన్‌స్ట్రుమెంటల్, మృదంగము హిందూస్థానీ సంగీతము- ఓకల్, తబలా, కథక్ నృత్యము, భరత నాట్యం మరియు కూచిపూడి నృత్యములలో ప్రభుత్వ సర్టిఫికేట్ పరీక్షలు (లోగడ సంగీత భూషణ పరీక్ష అని పిలువబడేది)

II కర్నాటక సంగీతము- ఓకల్ మరియు ఇన్‌స్ట్రుమెంటల్, మృదంగము హిందూస్థానీ సంగీతము- ఓకల్, తబలా, కథక్ నృత్యము, భరత నాట్యం మరియు కూచిపూడి నృత్యములలో ప్రభుత్వ డిప్లొమా పరీక్షలు (లోగడ సంగీత విశారద పరీక్ష అని పిలువబడేది.)

2. ఆసక్తిగల అభ్యర్థులు నిర్ణీత ఫారంలో దరఖాస్తును ప్రిన్సిపాల్, ప్రభుత్వ సంగీత మరియు నృత్యకళాశాల, విజయనగరము, విజయవాడ, కర్నూలు, హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ లకు 15-5-1974న తేదీలోగా చేరునట్లు పంపాలి. దరఖాస్తు పారాలను ఉచితంగా పై ప్రిన్సిపాల్స్‌నుండి స్వయంగా గాని లేదా 0-25 పైసల స్టాంపు అంటించిన స్వంత చిరునామాగల కవరుతో అభ్యర్థనలను పంపి పొందవచ్చును.
3. సెంటర్లలో థియరీ పరీక్షలు 6-6-1974 ఉదయం 10-00గంటల నుండి నిర్వహించబడును. ప్రాక్టికల్ పరీక్షలను ప్రిన్సిపాల్ ప్రాక్టికల్ పరీక్షల సమయంలో ఆయా ప్రిన్సిపాల్స్‌చే ప్రకటింపబడును.

సం/- పి. హెచ్. ఎస్. బి శర్మ
సెక్రటరీ
స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, ఆంధ్ర, హైదరాబాద్

DIPR & T: 130/74

ఉపాధ్యాయులకు ప్రవర్తనా నియమావళి ఆవశ్యకత
విద్యాశాఖ డైరెక్టర్ వి. రామచంద్రన్ సూచన

కర్నూలు మే 8 (పి. టి. ఐ)

రాష్ట్రంలో వివిధ విద్యా సంస్థలలో లక్షన్నర మంది ఉపాధ్యాయులున్నారని, అధ్యాపక వృత్తిలో ఉన్నవారికి ప్రవర్తన నిబంధనావళిని ఏర్పరచ వలసిన ఆవశ్యకత కలదని విద్యాశాఖ డైరెక్టర్ వి. రామచంద్రన్ మొన్న ఇక్కడ అభిప్రాయపడినారు.

ఇక్కడి అధ్యాపకుల శిక్షణ కళాశాల 22వ వార్షికోత్సవానికి శ్రీ రామచంద్రన్ అధ్యక్షత వహించారు

ఉపాధ్యాయుల సంఖ్యదినదినం పెరుగుతున్నదని ఈ వృత్తిలో ఉన్న కొందరిపై వివిధ విమర్శలు వినుపిస్తున్నాయని అందువల్ల అధ్యాపకులకు ప్రవర్తన నిబంధనావళిని ఏర్పరచ వలసిన ఆవశ్యకత కలదని రామచంద్రన్ సూచించారు.

ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సంప్రదాయాలను రూపొందించడానికి ఉపాధ్యాయులు అవసరాలను సమాజం ప్రభుత్వం గుర్తించి అవగాహన చేసుకొనేలా చేయడానికి బార్ కౌన్సిల్, మెడికల్ కౌన్సిల్ పద్ధతిని ఉపాధ్యాయులకు ప్రవర్తన నిబంధనావళిని రూపొందించడానికి వివిధ ఉపాధ్యాయ సంఘాలు కమిటీలు వేసి ఉపాధ్యాయుల సంఘ కార్యాచరణ సమితి పూనుకొనాలని విద్యాశాఖ డైరెక్టర్ కోరారు

కర్నూలు ప్రభుత్వ కళాశాల ఎదుట రౌండ్ టేబుల్ సమావేశాలను ప్రభుత్వం ఎడుగుపరిచి పరిష్కారానికి తోడ్పడగలదని కూడ రామచంద్రన్ అన్నారు.

కొనత కళాశాల ప్రిన్సిపాల్ కొండారెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాల అభివృద్ధి దశలో ఉన్నదని కళాశాల లైబ్రరీ సెస్సు పరిస్థితి రెండు మైళ్ల దూరంలోగల 'బి' క్యాంపు ప్రాంతంలో ఉన్నదని తెలిపారు

బాదేపల్లి గుమాస్తా సంఘం ఎన్నికలు

బాదేపల్లి మే 8

